వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 23: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌస్‌లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, డీటీపీ, సీ లాంగ్వేజ్, పైథాన్, టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, జూట్ బ్యాగ్ మేకింగ్, డ్రెస్ డిజైనింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ జ్యువెలరీ మేకింగ్, ఆర్టిఫిషియల్ ఫ్లవర్ మేకింగ్, బ్యూటీ షియన్, బ్రైడల్ మేకప్, మెహందీ డిజైనింగ్, హెయిర్ స్టైలిస్ట్, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులను అందించనున్నట్లు చెప్పారు. ఈ కోర్సులలో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు వచ్చే నెల 1లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9951210441, 9701 098541 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మణికొండ, జూలై 23: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మణికొండ మున్సిపలిటీకి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. మణికొండకు చెందిన పద్మజారామ్మోహన్‌కు రూ.13,500, సరస్వతీ, స్వరూపకు రూ.17,500 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మల్లేశ్, కౌన్సిలర్స్ బుద్దోళ్ల కావ్యాశ్రీరాములు, శైలజ, నాయకులు బషీర్, ఏర్పుల కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్, జూలై 23: శంషాబాద్ మండలంలోని పిల్లోనిగూడ గ్రామానికి చెందిన పి.యాదయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జుర్కి రమేశ్‌తో పాటు పలువురు ఉన్నారు.

అడుగుకో గుంత.. అధ్వానం దారంతా..

మరమ్మతుకు నోచుకోని బండ్లగూడ రోడ్లు

ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

గుంతలమయంగా మారిన కిస్మత్‌పూర్ నుంచి బండ్లగూడ చౌరస్తా రోడ్లు

బండ్లగూడ, జూలై 23: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారాయి. దీంతో వాహనదారులతో పాటు పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో కాలనీ రోడ్లతో పాటు ప్రధాన రహదారులు గుంతలమయంగా మారాయి. మరమ్మతులు చేయాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు ఏదో ఒక వంకతో తప్పించుకుంటున్నారు. కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ నుంచి బండ్లగూడ చౌరస్తా, పరామయిష్ హోటల్ నుంచి గంధంగూడ, హైదర్షాకోట్ వెళ్లే దారుల్లో భారీగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు సైతం పట్టించుకోకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని ప్రజలు సోషల్ మీడియాలో వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

యువజన వ్యతిరేక విధానాలపై కేంద్రంపై ఉద్యమాలు చేయాలి

హిమాయత్‌నగర్, జూలై 23: దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్ యువతకు పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 118వ జయంతి సందర్భంగా మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో చంద్రశేఖర్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాతృ దేశ విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన ఆజాద్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ప్రైవేట్ పరం చేస్తూ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు ఆర్.బాలకృష్ణ, నాయకులు షేక్ మహమూద్, మాజీద్ అలీఖాన్, అనిల్‌కుమార్, వంశీ, విజయ్, అరుణ్ పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

ఆరెమైసమ్మ లేబర్ అడ్డా వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

మణికొండ, జూలై 23: భవన నిర్మాణ కార్మికులకు బయోమెట్రిక్ సిస్టమ్‌ను తొలగించాలని.. కార్మికులందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 26న ఇందిరాపార్కు వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం గండిపేట మండల పరిధిలోని బండ్లగూడ ఆరెమైసమ్మ లేబర్ అడ్డా ఆవరణలో మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను అందమైన నగరంగా తీర్చిదిద్దుతున్న భవన నిర్మాణ కార్మికులకు ఇంటి జాగా లేదని అద్దె ఇంట్లో ఉండి జీవనాన్ని గడుపుతున్నారని.. అద్దెలు కట్టలేని దుస్థితిలో కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులందరికీ పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాలో షెడ్ల నిర్మాణం చేసి మంచినీళ్లు భోజన వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అడ్డా మీద లేబర్ అనేక అవస్థలు పడుతున్నారని వారందరి సమస్యల పరిష్కారానికై ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమస్యల పరిష్కారానికై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, అన్నపు ప్రభు, బాబు మియా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పోస్టులు పెంచాలి

మణికొండలో నిర్వహించిన సభ్యత్వ నమోదు వారోత్సవాల్లో పాల్గొన్న పీఆర్‌టీయూటీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు

మణికొండ/బండ్లగూడ, జూలై 23: జిల్లాలో ఉపాధ్యాయుల పోస్టులను విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పెంచాలని, బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గండిపేట మండలంలో సభ్యత్వ నమోదు వారోత్సవాలను నిర్వహించారు. మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గండిపేట్ కేజీబీవీ, నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బండ్లగూడ సీపీఎస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టులను రేస్నలైజేషన్ చేయాలన్నారు. పట్టణ ప్రాంతంలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో నాణ్యతమైన విద్యను అందించలేకపోతున్నామన్నారు. ఉమ్మడి ఏకీకృత సర్వీసు రూల్స్‌ను సాధించి ఉపాధ్యాయులకు ఎంఈవోలు, జేఎల్, డైట్ లెక్చరర్‌గా ప్రమోషన్లు ఇప్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను, 50 శాతం ఫిట్‌మెంట్ ఇప్పించాలన్నారు, పీఆర్‌సీ ఏర్పాటు చేయాలని, ఇటీవల జరిగిన పదోన్నతుల్లో మిగిలిపోయిన లెఫ్ట్ ఓవర్ వేకెన్సీల్లో అర్హత గల ఉపాధ్యాయుల చేత భర్తీ చేయాలన్నారు. 317 జీవోలో జరిగిన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మల్లేశ్, నరిసింహులు, కార్యదర్శి శివరాజ్, రాష్ట్ర బాధ్యులు మధుకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

ఖైరతాబాద్, జూలై 23 : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఆలిండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంకు వినతి పత్రం సమర్పించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జె. మల్లేశ్, సత్యనారాయణ మాట్లాడుతూ.. పెండింగ్ నెపంతో విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో అభివాదం చేస్తున్న నాయకులు

హిమాయత్‌నగర్, జూలై 23: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో మరింత ఆందోళన చేస్తామని తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో మీటర్ చార్జీలను పెంచి, సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఏడాదికి రూ.12వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాకు ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యల్లో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు స్వయం ఉపాధి కోసం ఆటోలను నడుపుకొంటూ తక్కువ ఆదాయాలతో జీవనం సాగిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వల్ల ఆటో డ్రైవర్లకు గిరికీ లేకపోవడంతో పూట గడవటం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన, నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పాటు రోడ్డు ట్యాక్సీలు, ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల జరిమానాలతో అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రైవేట్ ఫైనాన్సియర్ల వద్ద రుణాలు తీసుకుంటే అధిక వడ్డీలతో ఆటో డ్రైవర్లను దోపిడీ చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జమలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్‌రావు, ఎండీ.ఇమ్రాన్, కార్యదర్శి సామల భాస్కర్, సహాయ కార్యదర్శి కె.చందు, నాయకులు బైరగోని రాజుగౌడ్, తిరుమల్లేశ్ గౌడ్, జంగయ్య, శ్రీనివాస్, భిక్ష పతియాదవ్, ఎస్.అశోక్, కృష్ణమూర్తి, ఒమర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు..

జూబ్లీహిల్స్, జూలై 23: ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ పేర్కొన్నారు. యూసుఫ్‌గూడ లక్ష్మినరసింహ నగర్ సవేరా ఫంక్షన్ హాల్ వెనుక జీహెచ్ఎంసీ అధికారులు చేపడుతున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని.. వర్షాలు వస్తున్నందున రోడ్డు పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రజలకు సమస్యలు లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్, న్యాక్ ఏఈ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

నీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

మొక్కలు నాటి సంరక్షించాలి

బండ్లగూడ, జూలై 23: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీహిల్స్ కాలనీలో వన మహోత్సవం సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

బోనాల పండుగ ఏర్పాట్లు..

బోనాల పండుగ సందర్భంగా పద్మశ్రీహిల్స్ కాలనీలోని పోచమ్మ దేవాలయం వద్ద పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు జేసీబీ సహాయంతో శుభ్రం చేశామని కార్పొరేటర్ పద్మావతిపాపయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది ఇమ్రాన్, నాయకులు రాజు యాదవ్, కాలనీ అధ్యక్షులు కిశోర్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్

బాబుల్‌రెడ్డినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 23: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో పాటు పిల్లలకు ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజా పేర్కొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ అనిత ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత, అంగన్‌వాడీ టీచర్లు కనకవ్వ, అనిత, మాధవి, హేమలత, ఆశావర్కర్ లక్ష్మి, రేణుక, మంగ, మణెమ్మ, సునీతశర్మ, సంగీత పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న యువకుల అరెస్టు

శంషాబాద్ రూరల్, జూలై 23: గుట్టచప్పుడు కాకుండా ఓ ఇంట్లో కొంతమంది యువకులు గంజాయి సేవిస్తున్నట్లు స్థానికులు ఇచ్చిన సమాచారంతో శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు నాలుగురు యువకులను అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి బస్తీలో కొంతమంది యువకులు హల్ చల్ చేస్తూ స్థానికులపై చిందులు వేసి, ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారిపై అనుమానం రావడంతో స్థానికులు నిఘా పెట్టగా.. వారు గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించారు. మంగళవారం ఓ ఇంట్లో గంజాయి సేవిస్తున్న యువకులపై పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వెంటనే అక్కడికి చేసుకొని ఆ ఇంట్లో గంజాయి సేవిస్తున్న నాలుగురు యువకులను ఆదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. మత్తులో ఉన్న ఆ యువకులు పోలీసుల ఎదురుగానే మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు.. అంటూ నినదించారు. మత్తులో ఇబ్బంది పెట్టిన నలుగురు యువకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సిద్ధాంతి బస్తీలోని ఇసాక్ అనే యువకుడి ఇంట్లో దీపక్, వంశీ, పవన్‌ను అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

PUBLIC NOTICE

The members of general public are hereby informed that our clients are intending to purchase Plot bearing No. 429, admeasuring 500 Sq.yards in Survey No. 80, The Indira Gandhi Co-operative Housing Society Limited, situated at Gaganpahad Village, Rajendra Nagar Mandal, Ranga Reddy District, Hyderabad from its owner and possessor Smt. Dayala Veda Hima Vatsala. If any member of general public has any right, title, claim or interest in respect of the said property, they are hereby called upon to furnish particulars of such claim along with copies of the Documents etc., to the undersigned within a period of [7] days from the date of this publication, failing which our clients shall proceed with the transaction and conclude the same and objections, if any, raised subsequently will not be entertained.

Sd/- M.NARSIMHA REDDY, Advocate
M/s Ganu and Co Advocates
201-202, 3.5.874/A, Vipanchi Estates, Hyderguda, Hyderabad-500 029.

బహిరంగ ప్రకటన

తేదీ: 23-07-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారమివ్వనది ఏమనగా, నా క్లయింట్లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన ఆస్తుల కొనుగోలుకు సంబంధించి సదరు ఆస్తి యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆస్తుల వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్లు పాక్షిక అమ్మక ప్రతిపాదన కూడా చెల్లించారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన ఆస్తుల నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7) రోజులలోగా** సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7) రోజులలోగా** ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూలు ఆస్తులనందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించుట ద్వారా అవసరమైన డాక్యుమెంట్లు అనగా సేల్ డీడ్/AGPA మొ।। రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

షెడ్యూల్

ఆస్తుల వివరణ	యజమానుల పేరు
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, సోమాజిగూడ వద్దగల ప్లాట్ నెం. 1 (పాత నెం. 16 & 20)పై నిర్మించిన మున్సిపల్ ఇ.నెం. 6-3-906/A/1 కలిగిన ''శివ అపార్ట్‌మెంట్స్''గా పేరొందిన భవనంలో 833 చ.గజాలలో 10.53 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా 295 చ.అడుగుల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. 1A, మున్సిపల్ నెం. 6-3-906/A/1/1-A, PTIN నెం. 1100618095తో కలిగిన ఫ్లాట్.	**శ్రీ సుమంత్ ప్రతాప్ సింగ్,** తండ్రి: డా. సూర్యప్రతాప్ సింగ్, R/o. ఇం.నెం. 6-3-348/10/2, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500 082.
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, సోమాజిగూడ వద్దగల ప్లాట్ నెం. 1 (పాత నెం. 16 & 20)పై నిర్మించిన మున్సిపల్ ఇ.నెం. 6-3-906/A/1 కలిగిన ''శివ అపార్ట్‌మెంట్స్''గా పేరొందిన భవనంలో 833 చ.గజాలలో 13.78 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో సహా 386 చ.అడుగుల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. 1B, మున్సిపల్ నెం. 6-3-906/A/1/1-B, PTIN నెం. 1100619503తో కలిగిన ఫ్లాట్.	**శ్రీ సుశాంత్ ప్రతాప్ సింగ్,** తండ్రి: డా. సూర్యప్రతాప్ సింగ్, R/o. ఇం.నెం. 6-3-348/10/2, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500 082.

సం/- (V. మనోహర్ రావు), అడ్వకేట్
ప్లాట్ నెం. 399, రోడ్ నెం.81, ఫేజ్-3, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033, **ఫోన్: 9849016333.**